వలసదారులకు దుప్పట్లు పంపిణీ

దుప్పట్లు అందజేస్తున్న సంస్థ సభ్యులు

పెనుబల్లి, సెప్టెంబర్ 10: మండలంలోని చౌడవరం గ్రామంలో నివాసం ఉంటున్న చత్తీస్ గఢ్ వలసదారులకు ఆర్‌జీఏ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ సర్పంచ్, చౌడవరం కాంగ్రెస్ నాయకులు ఎస్‌కే నన్నే, బోగి అంజి, కనితి సత్యనారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆయుర్వేదిక్ వైద్యం రోగులకు శ్రేయస్కరం

బోనకల్లు, సెప్టెంబర్10: ఆయుర్వేదిక్ వైద్యం వృద్ధులకు శ్రేయోస్కరమని ఆయుర్వేదిక్ వైద్యాధికారి డాక్టర్ రాంప్రసాద్ అన్నారు. మంగళవారం బోనకల్లులో ఆయూష్ యూనాని ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. 105 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. వైద్యాధికారి మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఆయుర్వేదిక్ మందులను వాడటం వల్ల ఎటువంటి ఇబ్బందులు తలెత్తవన్నారు. వైద్యులను సంప్రదించి వారు ఇచ్చిన సలహాల మేరకు మందులను వాడాలని, ఆహార సమతుల్యాన్ని పాటించి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఫార్మాసిస్ట్ పద్మావతి, ఎంఎన్‌వో ఆలీమియా, సంజయ్‌బాబు, సునీల్‌కుమార్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించాలి

ముదిగొండ, సెప్టెంబర్ 10: ఓటర్ జాబితాలను పకడ్బందీగా రూపొందించాలని డీపీవో ఆశాలత అన్నారు. మంగళవారం మండలంలోని వెంకటాపురం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర్ జాబితా సర్వేను ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలని సూచించారు. ఇంటింటి సర్వేలో గుర్తించిన వివరాలు నమోదు చేసుకుని చనిపోయిన వారి ఓట్లు తొలగించాలని అన్నారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో రాంబాబు, కార్యదర్శి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

వెట్టి చాకిరీని వ్యతిరేకించిన 'ఐలమ్మ'

సత్తుపల్లి టౌన్: ఐలమ్మ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే

పెనుబల్లి...

వేంసూరు...

భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువ, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక వీర వనిత చాకలి ఐలమ్మ అని పలువురు పేర్కొన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతిని జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహాలకు, చిత్రపటాలకు రజకసంఘం, జాతీయ బీసీ సంక్షేమ సంఘం, సీపీఎం, కాంగ్రెస్ పౌర హక్కుల సంఘం, ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన తెగువ, వీరోచిత పోరాటం నేటి తరానికి ఆదర్శమన్నారు. నేటి మహిళలను ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి ఐలమ్మ చాటారన్నారు. – నమస్తే నెట్‌వర్క్

మధిర: ఐలమ్మ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న అధికారులు, నాయకులు

ఎర్రుపాలెం...

వైరాలో...

పేరుపల్లి కేసీఆర్ కాలనీలో 'ముంపు' విచారణ

కారేపల్లి, సెప్టెంబర్ 10: మండలంలోని పేరుపల్లి సమీపంలో ఇటీవల వరద ముంపునకు గురైన కేసీఆర్ డబుల్ బెడ్‌రూం కాలనీలో అధికారులు మంగళవారం విచారణ చేపట్టారు. వరద నీటిలో మునిగిన ఇళ్లలో విద్యార్థుల సర్టిఫికెట్లు, రెవెన్యూతోపాటు ఇతర విలువైన ధ్రువపత్రాలను కోల్పోతే వాటిని తిరిగి అందించేందుకు ఇంటింటికీ వెళ్లి విచారణ చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి నిరంజన్, స్థానిక అధికారులు సుధీర్, పగడాల పుష్ప, వసంత్, నాగందర్‌బాబు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ బ్యాంకు) Filtrix Syndicate
ఖమ్మం మెయిన్ శాఖ (0775)
1-7-70, మధు కాంప్లెక్స్, ఖమ్మం, తెలంగాణ.
cb775@canarabank.com

ఇ–వేలం అమ్మకం ప్రకటన

ఇ–వేలం తేది & సమయం: 25-09-2024న ఉ. 11.30 గం. నుండి మ. 12.30 గం. వరకు (అమ్మకం ముగిసేంత వరకూ ప్రతిసారీ 5 నిమిషాల కాలవ్యవధి గల అవరిమిత పొడిగింపులతో). బయానా దాఖలుకు చివరి తేది: 24-09-2024న సా. 5.00 గం.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ–వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన, అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ తెలిపిన విధంగా **కెనరా బ్యాంక్**కు బకాయి ప్లస్ వర్తించిన వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలను రాబట్టుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన"** విక్రయించబడతాయని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

1 **రుణగ్రహీత పేరు: శ్రీ వరియాల్ అలిగ్గాండర్ రెడ్డి (రుణగ్రహీత), తండ్రి ప్రేమ్ కుమార్ రెడ్డి,** ఇం.నెం.6–3–7, ప్రేమ్‌లీన్ ఇండస్ట్రీస్, ఇల్లందు క్రాస్ రోడ్, ఖమ్మం అర్బన్, ఖమ్మం–507002.
జాయింట్ రుణగ్రహీత: 02. శ్రీ వరియాల్ ప్రేమ్ కుమార్ రెడ్డి (సహ–రుణగ్రహీత) తండ్రి బలరాం, ఇం.నెం.6–3–7, ప్రేమ్‌లీన్ ఇండస్ట్రీస్, ఇల్లందు క్రాస్ రోడ్, ఖమ్మం అర్బన్, ఖమ్మం–507002.
బకాయి మొత్తం: రూ.30,28,480.98 (ముప్పై లక్షల ఇరవై ఎనిమిది వేల నాలుగు వందల ఎనభై రూపాయల తొంభై ఎనిమిది పైసలు మాత్రమే) ప్లస్ వర్తించని వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలు, వ్యయాలు , ఖర్చులతో.
స్థిరాస్తి వివరణ మరియు పూర్తి వివరాలు: భానాపురం హవేలి, ఖమ్మం అర్బన్ మండలం, ఖమ్మం జిల్లా వద్ద గల, టాయిలెట్ ఆర్‌సిసి రూఫ్ 67 చ.అ.తో, ఎసి షీట్ రూఫ్ 325 చ.అ. ఆర్‌సిసి రూఫ్ 1,060 చ.అ. ప్లింత్ ఏరియా గల ఆర్‌సిసి రూఫ్ మరియు ఎసి షీట్ బిల్డింగ్ సర్వే నెం.227 పార్ట్‌లో 229.46 చ.గజాలు = 191.61 చ.మీ. విస్తీర్ణం సంబంధిత ఖాళీ స్థలంతో ఇం.నెం.6–3–3, పార్ట్ (కొత్త నెం.6–3–7/బి), సరిహద్దులు: తూర్పు: ఖమ్మం నుండి ఇల్లందు PWD & R&B రోడ్, పడమర: గ్రామం పంచాయతీ రోడ్, ఉత్తరం: వర్మా అనిల్ కుమార్ రెడ్డికి చెందిన ఇల్లు, దక్షిణం: ఇతరుల ఇల్లు మరియు మిడిల్ జాయింట్ వాల్.
రిజర్వు ధర: రూ.78,01,300/- బయానా: రూ.7,80,000/-

2 **రుణగ్రహీత పేరు: సాయి రామ్ పౌల్ట్రీ ఫార్మ్ (ప్రొప్రైటర్‌షిప్), యజమాని పోరిక ఇందిరా,** ఇం.నెం.432/ఎ/1, రఘునాథపాలెం, ఖమ్మం, ఖమ్మం అర్బన్ మండలం, ఖమ్మం507002,
బానోత్ మురళీదర్ సింగ్ (హామీదారు మరియు తనఖాదారు), తండ్రి శ్రీ రామ్‌లాల్, ఇం.నెం.8–6–113, శుక్రవారపుపేట, ఖమ్మం అర్బన్, ఖమ్మం–507001.
బకాయి మొత్తం: రూ.50,14,754.84 (యాభై లక్షల పద్నాలుగు వేల ఏడు వందల యాభై నాలుగు రూపాయల ఎనభై నాలుగు పైసలు మాత్రమే) ప్లస్ వర్తించని వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలు, వ్యయాలు , ఖర్చులతో.
స్థిరాస్తి వివరణ: ఖమ్మం టౌన్‌లోని శుక్రవారపుపేట వీధి వద్ద పై సదరు ఇం.నెం.(పాత నెం.2–16/30) లో గల కూలగొట్టిన ఇంటిపై ఇం.నెం.8–6–113 కలిగిన ఇంటి ప్రకారం, 200.00 చ.గజాలు విస్తీర్ణంలో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్ మరియు 1వ అంతస్తు గల నివాస ఆర్‌సిసి బిల్డింగ్ యావత్తు, సరిహద్దులు: తూర్పు: రాజయ్య ఇంటి నెం.8–6–114, పడమర: గణి ఇం.నెం.8–6–112, ఉత్తరం: మోహన్‌లాల్ ఇల్లు, దక్షిణం: మున్సిపల్ రోడ్.
రిజర్వు ధర: రూ.65,16,950/- బయానా: రూ.6,51,695/-

ఆస్తిని 24.09.2024న మ.3.00 గం.లోగా తనిఖీ చేసుకొనవచ్చు.
బ్యాంక్‌కు తెలిసిన తాకట్టు రుణభారాలు లేవు.
రిజర్వు ధరలో 10% బయానాను M/s PSB అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క ఇ–వాలెట్‌లో డిపాజిట్ చేయాలి (ఇ–బిక్రీ పోర్టల్‌లో నేరుగా లేదా అందులో చలాన్‌ను జనరేట్ చేయుట ద్వారా సదరు చలాన్‌లో తెలిపిన విధంగా అకౌంట్ వివరాలలో RTGS/NEFT ద్వారా బయానాను డిపాజిట్ చేయాలి.
వేలం ఆన్‌లైన్ పోర్టల్ https://ebkray.in ద్వారా నిర్వహించబడును.
బిడ్డింగ్ ప్రాసెస్ మ్యానువల్, బిడ్డర్ రిజిస్ట్రేషన్ మరియు బయానా చెల్లింపు కొరకు దర్శించండి: ఆన్‌లైన్ పోర్టల్ https://ebkray.in. సంప్రదించండి: 8291220220, ఇమెయిల్: support.ebkray@psballiance.com.
అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కోసం కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (**www.canarabank.com**) లో ఏర్పాటు చేసిన "ఇ–ఆక్షన్" లింక్‌ను రిఫర్ చేయండి లేదా ఏదేని పని రోజున కార్యాలయ వేళలలో **బ్రాంచి మేనేజర్, కెనరా బ్యాంక్, ఖమ్మం శాఖ, ఫోన్: 7738980515** వారిని సంప్రదించవచ్చును.
తేది: 31-08-2024, ప్రదేశం: వరంగల్
సం/– అధీకృత అధికారి, కెనరా బ్యాంక్.

మన రాష్ట్రం మన పత్రిక నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331762

CHANGE OF NAME
I, KARLAPATI BHASKAR RAO (Old Name) R/o. H.No. 1-92, CHERVU BAZAR, CHERVUMADHARAM, NELAKONDAPALLI (M), KMAMMAM DIST - 507169. T.S. Hereby Change my Name as KARLAPATI BHASKARARAO (New Name) for all purpose.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన సదస్సు

కొణిజర్ల, ఆగస్టు 10: మండలంలోని తనికెళ్లలోని తెలంగాణ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో బాలికలకు బ్రెస్ట్ క్యాన్సర్‌పై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళా అధ్యాపకులకు, విద్యార్థినులకు ప్రాథమిక నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. 'స్వచ్ఛ మహిళా – స్వచ్ఛ భారత్' అనే కార్యక్రమంలో యువీ కెన్ ఫౌండేషన్ బాధ్యులు పావని, విద్య, సత్యావతి, డాక్టర్ షానంద్ ఈ పరీక్షలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీవాణి, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకులకు దరఖాస్తుల ఆహ్వానం

కొణిజర్ల, ఆగస్టు 10: మండలంలోని తనికెళ్ల తెలంగాణ గిరిజన బాలికల డిగ్రీ కళాశాలలో 2024–25 విద్యాసంవత్సరానికి గాను కంప్యూటర్ సైన్స్ బోధించేందుకు పార్ట్‌టైం అధ్యాపకులుగా పనిచేసేందుకు అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీవాణి మంగళవారం తెలిపారు. ఎమ్మెస్సీ కంప్యూటర్‌సైన్స్, బీఈడీ పూర్తిచేసిన వారు ఈ నెల 17న కళాశాలలో 11:30 గంటలకు జరిగే ఇంటర్వ్యూకు హాజరుకావాలని సూచించారు.

పేద కుటుంబాలకు దుస్తుల పంపిణీ

కారేపల్లి, ఆగస్టు 10: వర్షాల కారణంగా కూలి పనులు లేక ఇబ్బందులు పడుతున్న వంద పేద కుటుంబాల వారికి బీఆర్ఎస్ మైనార్టీ విభాగం నాయకుడు ఆపన్నహస్తం అందించారు. ఆయా కుటుంబాల వారికి మంగళవారం దుస్తులు పంపిణీ చేశారు. ఖలీలుల్లాఖాన్, సద్దాం, కొమ్ము ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

డొనేషన్ బాక్స్ ఏర్పాటు

కొణిజర్ల, ఆగస్టు 10: ఖమ్మం కలెక్టర్ ఆదేశాల మేరకు 'ఖమ్మం కోసం నేను సైతం' కార్యక్రమంలో భాగంగా వరద బాధితుల సహాయార్థం స్థానికంగా ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి విగ్రహం వద్ద 16వ వార్డు ఇన్‌చార్జి మురళీ డోనేషన్ బాక్స్ ఏర్పాటుచేశారు.

'హైడ్రా'కి డిప్యూటేషన్‌పై ఖమ్మం రిజర్వ్ ఇన్‌స్పెక్టర్

మామిళ్లగూడెం, సెప్టెంబర్ 10: ఖమ్మం పోలీస్ కమిషనరేట్‌లో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎన్.నాగేశ్వరరావును హైడ్రా విభాగానికి డిప్యూటేషన్ పద్ధతిలో విధులు నిర్వహించేందుకు ఆ శాఖ డీజీ మహేశ్ ఎం భగవత్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

కారేపల్లి, సెప్టెంబర్ 10: సీజనల్ వ్యాధుల నిర్మూలన, దోమల నివారణ కోసం వైద్యశాఖ, గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం పారిశుధ్య పనులు చేపట్టారు. డ్రైడేలో భాగంగా పంచాయతీ ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది గ్రామాల్లో పర్యటించి పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు.

అపస్రుతులు లేకుండా గణేశ్ నిమజ్జనాలు చేయాలి

ఉత్సవ కమిటీల సమావేశంలో అడిషనల్ డీసీపీ నరేశ్‌కుమార్

మామిళ్లగూడెం, సెప్టెంబర్ 10: అపస్రుతులు లేకుండా గణేశ్ నిమజ్జనాలు చేయాలని అడిషనల్ డీసీపీ నరేశ్‌కుమార్ సూచించారు. ఖమ్మం కాల్వొడ్డు, ప్రకాశ్‌నగర్ సమీపంలోని వినాయక నిమజ్జనం ప్రాంతాలను టౌన్ ఏసీపీ రమణమూర్తి, సీఏఆర్ ఏసీపీ సుశీల్‌కుమార్‌లతో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం ఆయా ఉత్సవ కమిటీల బాధ్యులతో త్రీటౌన్ పీఎస్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గణేశ్ విగ్రహాలను మున్నేటిలో నిమజ్జనం చేసే సమయంలో ఎలాంటి ఘటనలకూ తావులేకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బారికేట్లు ఏర్పాటుపాటు గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. త్రీటౌన్ సీఐ రమేశ్, ఆర్ఐ కామరాజు తదితరులు పాల్గొన్నారు.

దూర విద్యా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

బోనకల్లు, సెప్టెంబర్ 10: దూర విద్యా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు సూచించారు. బోనకల్లు ఉన్నత పాఠశాలలో మంగళశారం నిర్వహించిన హెచ్ఎంల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం దూర విద్యా కేంద్ర పోస్టర్లను ఆవిష్కరించారు. తూటికుంట్ల గ్రామంలో చైతన్య విద్యాలయంలో నిర్వహిస్తున దూర విద్యా కేంద్రంలో పదోవ తరగతితో పాటు, ఒకే సిట్టింగ్‌లో ఇంటర్ పూర్తి చేసుకోవచ్చని పేర్కొన్నారు. అక్టోబర్ 3వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు.

వైద్యం, పారిశుధ్యంపై అవగాహన

మధిర, సెప్టెంబర్ 10: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వరికూటి సుబ్బరావు ఆదేశాల మేరకు మధిర పరిధిలోని పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గ్రామాల్లో, పట్టణంలో ఇంటింటికి తిరుగుతూ మంగళవారం డ్రైడే నిర్వహించారు. అనంతరం పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్యం, దోమల నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ పృథ్వీరాజ్, డాక్టర్ జాహ్నవి, ఆరోగ్య సిబ్బంది సూపర్‌వైజర్, ఏఎన్ఎం, ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడీ, ఐకేపీ, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్తం

శ్వేతాలక్ష్మారెడ్డి మృతికి 'వద్దిరాజు' సంతాపం

ఖమ్మం, సెప్టెంబర్ 10: మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు డాక్టర్ లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతా లక్ష్మారెడ్డి మృతి పట్ల రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. శోకతప్తులైన ఆమె భర్త, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

నరసింహారావుకు డాక్టరేట్

కందుల నరసింహారావు

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 10: ఖమ్మం రూరల్ మండలం ఎం.వెంకటాయపాలేనికి చెందిన కందుల నరసింహారావు కాకతీయ యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ (డాక్టరేట్) అందుకున్నారు. గణిత శాస్త్రంలో 'స్టడీ ఆఫ్ డిసెపెర్సివ్ బిహేవియర్ ఆఫ్ వేవ్స్ అండ్ వైబ్రేషన్ ఇన్ డిఫరెంట్ ఎలాస్టిక్ సాలిడ్స్' అనే అంశంపై ఆయన పరిశోధన పత్రాన్ని సమర్పించారు. నరసింహారావు ప్రస్తుతం మరిపెడ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.

పలు పాఠశాలల తనిఖీ..

తల్లాడ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంఈవో దామోదర ప్రసాద్‌తో కలిసి రిజిస్టర్లను పరిశీలించారు. జడ్పీహెచ్ఎస్ పందిళ్లపల్లి, జీహెచ్ఎస్ కల్లూరు, జీహెచ్ఎస్ నాగులవంచలో పదో తరగతి విద్యార్థులకు మోటివేషన్ తరగతులు తీసుకున్నారు.

18 నుంచి డీఈడీ పరీక్షలు: డీఈవో

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 10: డీఈడీ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ఈ నెల 18 నుంచి 24 వరకు జరుగుతాయని డీఈవో సోమశేఖర శర్మ మంగళవారం తెలిపారు. నిర్ణీత తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

ఖమ్మం, సెప్టెంబర్ 10: మంత్రి తుమ్మల నాగేశ్వరావు పిలుపు మేరకు తుమ్మల యుగేందర్ యువసేన ఆధ్వర్యంలో సమకూర్చిన నిత్యావసర సరుకులు, రాత పుస్తకాలను కేఎంసీ మేయర్ నీరజ.. ఖమ్మంలోని 35, 47, 49 డివిజన్లలో మంగళవారం పంపిణీ చేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఖమ్మం, సెప్టెంబర్ 10: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫార్సుతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఖమ్మంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆ కార్యాలయ ఇన్‌చార్జి తంబూరు దయాకర్‌రెడ్డి 65 మంది లబ్ధిదారులకు మంగళవారం పంపిణీ చేశారు.

అన్నదానం

చింతకాని, సెప్టెంబర్ 10: గణేశ్ శరన్నవరాత్రుల సందర్భంగా మండలంలోని ప్రొద్దుటూరు గ్రామంలో వినాయక మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమాల్లో పీఏసీఎస్ చైర్మన్ కొండపల్లి శేఖర్‌రెడ్డి, డైరెక్టర్ కిలారు మనోహర్‌బాబు, కూరపాటి కిషోర్, పులి యజ్ఞనారాయణ, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వరదనీటిలో ఆరోగ్య ఉపకేంద్రం

బోనకల్లు, సెప్టెంబర్ 10: మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రం వరదనీటిలో కొనసాగుతుంది. ఒకవైపు వైద్యసిబ్బంది, మరోవైపు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు చుట్టు ఎత్తులో ఇళ్లు ఉండటం వల్ల దిగువ భాగంలో ఉన్న ఆరోగ్య ఉపకేంద్రం ఆవరణలో నీళ్లు చేరుతున్నాయి. నీరు ఉండడం వల్ల ఆరోగ్య ఉపకేంద్రం వచ్చి ప్రజలు వెనుతిరిగి పోతున్నారు. ఉపకేంద్రం లోపల ఉన్న మందులు, ఇతర సామగ్రి తడిచి పోయాయి. ఆరోగ్య ఉపకేంద్రాన్ని మంగళవారం సీపీఐ నాయకులు యంగల ఆనందరావు, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, జయరాజు సందర్శించి నూతన భవనాన్ని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

'వరద బాధితులను ఆదుకోవాలి'

ఖమ్మం కమాన్‌బజార్, సెప్టెంబర్ 10: వరదల వల్ల ఖమ్మం, భద్రాద్రి, మహబూబాబాద్, ములుగు జిల్లాల్లో వేలాదిమంది సర్వం కోల్పోయి నిరాశ్రయులైనందున ప్రభుత్వం తక్షణమే వారిని ఆదుకోవాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు డిమాండ్ చేశారు. ఖమ్మంలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడారు. గోకినేపల్లి వెంకటేశ్వర్లు, అవుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఆధ్వర్యంలో బస్‌పాస్‌లు

ఎర్రుపాలెం, సెప్టెంబర్10: ఆర్టీసీ మధిర డిపో ఆధ్వర్యంలో మండలంలోని మొలుగుమాడు, శఖునవీడు గ్రామాలకు చెందిన దివ్యాంగులకు 50 శాతం సబ్సీడీపై మంగళవారం బస్‌పాసులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది నాగుల్ మీరా, ఎర్రుపాలెం మండల వికలాంగుల సంఘం అధ్యక్షుడు కోట వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సీపీఎం నిరసన

మధిర, సెప్టెంబర్ 10: మధిర మున్సిపాలటీని చెత్త మున్సిపాలిటీగా మున్సిపల్ కమిషనర్ తయారు చేస్తున్నారని ఆరోపిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట చెత్తతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు శీలం నర్సింహారావు, పాపినేని రామనర్సయ్య మాట్లాడుతూ పట్టణంలోని పలుప్రాంతాల్లో కొంతకాలంగా చెత్తఅంతా ఎక్కడపడితే అక్కడ కుప్పలుగా పేరుకుపోయిందని అన్నారు. ఈ సందర్భంగా వాగ్వాదం జరిగింది.

ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం

ఎంపీ వద్దిరాజుకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న నిర్వాహకులు

ఖమ్మం, సెప్టెంబర్ 10: సుప్రసిద్ధ మృదంగ విద్వాంసులు ఎల్లా వెంకటేశ్వరరావును శ్రీవాణీగిరిజా సంగీత నాటక కళాసమితి ఈ నెల 14న ఘనంగా సన్మానించనుంది. హైదరాబాద్ నాంపల్లి తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఆ రోజు సాయంత్రం జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిందిగా కోరుతూ కళాసమితి అధ్యక్షులు చల్లగాలి (ప్రతికంఠం) వెంకటరాజు.. రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ లను మంగళవారం హైదరాబాద్‌లో ఆహ్వానపత్రిక అందజేశారు.

'మిస్ట్'లో విద్యార్థులకు వర్క్‌షాప్

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ హరికృష్ణ

సత్తుపల్లిటౌన్, సెప్టెంబర్10: స్థానిక మదర్‌థెరిస్సా అటానమాస్ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం నుంచి 12వ తేదీ వరకు మూడు రోజుల పాటు సీఎస్సీ, ఏఐఎంఎల్ విద్యార్థులకు వర్క్‌షాపు నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ తెలిపారు. వర్క్‌షాప్‌లో మెంటార్ లిమిటెడ్ ఆధ్వర్యంలో డేటా సైన్స్, మిషన్ లెర్నింగ్ విద్యార్థుల్లో నైపుణ్యం పెంచే ప్రాజెక్టు రూపకల్పన, పైథాన్ ప్రొగ్రాంపై విశ్లేషణ, కోడింగ్ నేర్చుకోవడంలో మెళుకువలు నేర్పిస్తారన్నారు. కార్యక్రమం